క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ: మండలంలోని కొట్రలో నిర్మిస్తున్న శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం దాతలు ఆర్థికసాయం అందజేశారు. హైదరాబాద్‌లోని కొల్లూరి షాపింగ్ మాల్ యజమాని రూ.15 వేలు, కొట్ర గ్రామానికి చెందిన కొండల్‌రావు రూ. 2116, కన్న రూ.3,116 చొప్పున విరాళంగా అందజేశారు. మల్లేయ్యగౌడ్, నిరంజన్, శ్రీనుగౌడ్, కృష్ణగౌడ్, రమేష్‌గౌడ్, అల్లాజీగౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్యసాయిబాబా 99వ జయంతి సందర్భంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. హెచ్‌ఎం బషీర్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

కల్వకుర్తి: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఐసీటీసీ కౌన్సిలర్ లింగయ్య ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించారు. నెలరోజుల పాటు అన్ని విద్యాసంస్థలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్జీఓ సిబ్బంది వాణి, పద్మ, శివయ్య, బాలు, సుజాత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు

వెల్దండ: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సభ్యత్వ నమోదును జిల్లా ఇన్‌చార్జి దుర్గాప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొని బాధ్యతగా పని చేయాలన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు రశీదులను అందజేశారు. కార్యక్రమంలో బండల రామచంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ, బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, శ్రీనివాసచారి, జంగయ్యయాదవ్, బాలస్వామి, శేఖర్‌రెడ్డి, విష్ణుగౌడు, శ్రీశైలం, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చెర్కూర్‌లో తాగునీటి ఇబ్బందులు

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోయింది. గ్రామంలో బోరు ద్వారా నీరు సరఫరా చేస్తున్న మోటర్లు మరమ్మతులకు గురయ్యాయి. బుధవారం గ్రామంలో ట్యాంక్‌ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రజలు సొంతఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనగోలు చేసుకుంటున్నారు. ఈ విషయంపై కార్యదర్శి బాల్‌రాజ్‌ను ఫోన్‌లో సంప్రదించగా మిషన్ భగీరథ నీరు నిలిచిపోవడంతో తాగునీరు సమస్య తలెత్తిందని పేర్కొన్నారు. రెండు రోజుల్లో మోటర్లను బాగుచేస్తామని వివరించారు.

రెచ్చగొట్టే పోస్టింగులు పెడితే చర్యలు

నాగర్‌కర్నూల్ క్రైం: సోషల్‌మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగులు పెడితే చర్యలు తీసుకుంటామని సీఐ కనకయ్య గౌడ్ అన్నారు. ఇటీవల రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన మహిళలను కించపరుస్తూ అసభ్యకరంగా పోస్టింగ్ చేసిన వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి చెందిన శరత్‌బాబు ఫేస్‌బుక్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహిళలను కించపరుస్తు పోస్టులు పెట్టడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హైదరాబాద్‌లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతు



వెల్దండ: మండలంలోని తిమ్మినోనిపల్లి రోడ్డు గుంతలమయంగా మారడంతో గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో బుధవారం గ్రామానికి చెందిన ప్రశాంత్‌రెడ్డి సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మట్టివేసి జేసీబీ సహాయంతో లెవలింగ్ చేశారు. గ్రామస్తులు ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

తెలకపల్లి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని రాకొండ కస్తూర్బా పాఠశాలలో బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కైలాసుసత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో బాల్య వివాహాలు నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌ఓ హసీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..



పెద్దకొత్తపల్లిలో..



తెలకపల్లిలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ఓం గణేశాయ నమః

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఐదో రోజు బుధవారం వినాయక ఉత్సవాలు కొనసాగాయి. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినాయకుల శోభాయాత్ర నేత్రానందంగా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

- కల్వకుర్తిలో భజనలు, కోలాటాలతో వినాయక మండపాలు సందడిగా మారాయి. తాండ్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు.
- కొల్లాపూర్‌లో వినాయక విగ్రహాల వద్ద సత్యానారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. పలు కాలనీల్లోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.
- చారకొండ, లింగాల, పెంట్లవెల్లి, తాడూరు, పెద్ద కొత్తపల్లి, మన్ననూర్‌లో అన్నదానం చేశారు.
- నాగర్‌కర్నూల్, తెలకపల్లి, వెల్దండలో పలు విగ్రహాల శోభాయాత్ర ఆకట్టుకుంది.
- కొల్లాపూర్ పట్టణం సమీపంలోని కేఎల్ఐ కాలువలో, సోమశిలలోని కృష్ణానదిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.
- కొల్లాపూర్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఉత్సవ కమిటీ నాయకులతో కొల్లాపూర్ సీఐ మహేష్ సమావేశం ఏర్పాటు చేసి నిమజ్జనంపై చర్చించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఉన్నారు.



పెంట్లవెల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

వెల్దండ: మండల కేంద్రంలో ఆయా గ్రామాల్లో నిర్వహించే వినాయక నిమజ్జన ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం నిమజ్జన ఉత్సవాలపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి, పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

- వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు కోరారు. ఉప్పునుంతల మండలంలోని తాడూరు చెరువును సీఐ రవీందర్, ఎస్ఐ రాము, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి డీఎస్పీ పరిశీలించారు.



తాడూరు చెరువును పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

రోడ్ల మరమ్మతు చేపట్టండి

కల్వకుర్తి టౌన్: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి దెబ్బతిన్న రోడ్లను ఆయన పరిశీలించారు. ఎల్లికల్ రోడ్డుకు మరమ్మతు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో వినాయక నిమజ్జనానికి సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ మాడల్ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఎర్రకుంటను ఎమ్మెల్యే పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించిన వివరాలను పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు బాలు నాయక్, శ్రీను, ఎజాస్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, సీఐ నాగార్జున, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.



ఎల్లికల్‌లో దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

నాగర్‌కర్నూల్ క్రైం: అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని జిల్లా షీటీం ఇన్‌చార్జ్ ఏఎస్ఐ విజయలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళలు, యువతులు, విద్యార్థినులపై జరిగే నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అమ్మాయిలకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు వెంటనే షీటీం నంబర్ 8712670759కు ఫోన్ చేయాలన్నారు. ఎవరైనా ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని చుక్కాయిపల్లిలో అమర్చిన 6 సీసీ కెమెరాలను డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. రూ.లక్షతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మూడో వార్డు కౌన్సిలర్‌ను అభినందించి సన్మానించారు. అనంతరం గ్రామంలో వినాయక మండపాలను డీఎస్పీ సందర్శించారు. కార్యక్రమంలో సీఐ మహేష్, ఎస్ఐ హృషికేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం

బల్మూర్: క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని ఎంపీడీఓ రాఘవులు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలు ఆయన ప్రారంభించారు. ఎస్ఐ గురుస్వామి, జీహెచ్‌ఎంలు విష్ణుమూర్తి, నరేందర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, రాంసింగ్, గజేంద్ర శ్రీనివాస్, పీఈటీలు విజయ, పాండు, మణి, గోపాల్ రూప్లా, శ్రీశైలం, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఉప్పునుంతల: మండలంలోని పెద్దాపూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన చలిచీమల చెన్నయ్య కుటుంబాన్ని బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు, నాయకులు పరామర్శించారు. రూ. 5వేలు ఆర్థికసాయం అందించారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని బెక్కెర గ్రామానికి చెందిన నర్సమ్మ ఇటీవల మృతిచెందింది. తోటపల్లి గ్రామానికి చెందిన జయమ్మ బాధిత కుటుంబానికి రూ.5 వేలు, 50 కేజీల బియ్యాన్ని సమకూర్చగా గ్రామస్తులు బుధవారం మృతురాలి భర్త నాగయ్యకు అందజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాడూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లికి తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఆస్పత్రి పనితీరు, సిబ్బంది వివిధ వివరాలను డీఎంఅండ్‌హెచ్‌ఓ స్వరాజ్యలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రోహిణి, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మల్లయ్య, మల్లేష్, శేఖర్, వెంకటయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ (బిజినేపల్లి): తిమ్మాజిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తాడూరులో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

తెలకపల్లి: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. భోజనశాల అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట కాంట్రాక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి 40 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ పాండు, అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

తాడూరు: ధరణి పోర్టల్‌లో భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ధరణి లోపాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అదేవిధంగా శిర్సవాడ గ్రామ శివారు సర్వే నంబర్లు 272, 322, 331, 352 లలో వారసత్వం ప్రకారం రావాల్సిన భూములు ధరణిలో తప్పుగా నమోదు కావడం వల్ల బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ



బల్మూర్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.తారాసింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రికార్డులు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వ వివరాలను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రక్త పరీక్షలు చేయాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యాధికారిని ప్రశాంతి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లి, ఎత్తం, నర్సాయిపల్లి, మైలారం, తదితర పాఠశాలలను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి బుధవారం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన ప్రకారం విధులకు హాజరు కావాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు.

విరాళాల సేకరణ

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరద బాధితుల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, పర్వతాలు, ఈశ్వర్, మల్లేష్, పాదిలరామయ్య, అశోక్, ఆంజనేయులు, సత్యనారాయణ, దశరథం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏఓ కు వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని కోరుతూ మాలమహానాడు రాష్ట్ర నాయకుడు చింతసత్తి డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో గైడ్‌లైన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి నిరోధకంగా ఉన్నందున ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సాధ్యం కాదని రాష్ట్రపతికి లేఖ పంపాలని కోరారు. ప్రజా మనోభావాలను అర్థం చేసుకొని ఎస్సీ వర్గీకరణ చేయొద్దని తెలిపారు. మహేష్, నిరంజన్, చంద్రయ్య, కురుమయ్య, రాంచందర్, బాలస్వామి, ఈశ్వర్, మల్లేష్, చెన్నయ్య పాల్గొన్నారు.

రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యునిస్ట్‌లదే కీలక పాత్ర పోషించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం, వక్రీకరణలు అనే బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బీజేపీ నాయకులు వక్రీకరిస్తున్నారన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు, బి ఆంజనేయులు, ఈశ్వర్, అశోక్, రామయ్య, దశరథం, బాలస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు శిక్షణ



తెలకపల్లి: మండలంలోని పెద్ద చెరువు వద్ద 36 మంది మత్స్యకార యువకులకు బుధవారం మత్స్యశాఖ అధికారి రెహమాన్ శిక్షణ ఇచ్చారు. చెరువులో వలలు విసరడం, చేపలు పట్టడం, వల అల్లడం, చెరువులో తెప్పపై తెడ్డుతో చేపల వేటకు వెళ్లడం, ఈత ఈదడంపై శిక్షణ, అవగాహన కల్పించారు.

తహసీల్దార్ బదిలీ

వెల్దండ: తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న రవి కుమార్ బుధవారం జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వర్తిన్న కార్తీక్ కుమార్‌ను వెల్దండ తహసీల్దార్‌గా నియమిస్తునట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.


సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

చారకొండ: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూటీఎస్ నిరంతరం పని చేస్తుందని జిల్లా కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి తుమ్మల సురేందర్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జంగు నాయక్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రశాంత్, మహిళ ఉపాధ్యక్షురాలు గీతా, కార్యదర్శిగా శివరామ కృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎన్నికయ్యారు. రాష్ట్ర నాయకులు కమాలాకర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం భగవాన్ రెడ్డి, యాదగిరి ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ నాయకులు తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

చారకొండ: పారిశుద్ధానికి ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలంలోని పంచాయతీ అధికారులు, ఉపాధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల వారిగా అభివృద్ధి తదితర వాటిపై సమీక్షించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి వచ్చే నెల 02 తేదీ వరకు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక తయారు చేసి, అందులో భాగంగా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు అర్హులైన వారిని గుర్తించాలని తెలిపారు. ఎంపీఓ వెంకటేష్, ఏపీఓ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం



లింగాల: పర్యావరణాన్ని కాపాడుకుందామని జీహెచ్‌ఎం బషీర్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రతి విద్యార్థికి ఒకటి చొప్పున మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: పార్టీ పిలుపు మేరకు ఈ నెల 12న అన్ని జిల్లాలోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల్‌నర్సింహ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద బాధితుల కోసం రూ.10 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గద్దర్ జీవితం స్ఫూర్తిదాయకం



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మన్ననూర్: ప్రజా గాయకుడు గద్దర్ స్ఫూర్తిని అలవర్చుకుని ప్రజా జీవనం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మన్ననూర్‌లోని అంబేడ్కర్ కూడలిలో గద్దర్ గళం ఆధ్వర్యంలో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నల్లమల ప్రజలకు గద్దర్‌కు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ప్రశ్నించే తత్వం కలిగిన గద్దర్, ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదిలేసి పేద వర్గాలు, బానిస బ్రతుకుల విముక్తికి ఉద్యమ బాటలో ఆట పాటలతో 50 ఏళ్ల సుదీర్ఘమైన ఉద్యమం చేశారని అన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విగ్రహ దాత సత్తయ్య మాట్లాడుతూ.. గద్దర్ తన ఉద్యమ జీవన ప్రయాణంలో ప్రతి గ్రామంలో గోసి, గొంగడి, కాలిగజ్జెలతో ప్రజా చైతన్యం చేసే 100 మంది కళాకారులను తయారు చేశారని అన్నారు. అంతకు ముందు ప్రజా కళాకారులు, గద్దర్ వారసులు ఏపూరి సోమన్న, జక్క గోపాల్, మోహన్ బృందం ఆలపించిన ఆట పాటలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గద్దర్ గళం సభ్యులు సత్తయ్య, సమ్మయ్య, నాసరయ్య, ఎల్లస్వామి, శ్రీనివాసాచారి, యశ్వంత్, అంతటి మల్లేష్ పాల్గొన్నారు.

మరమ్మతు చేపట్టాలి

అచ్చంపేట రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశించారు. బుధవారం అచ్చంపేటలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని చెరువులు, కుంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈలు బాలస్వామి, మాణిక్‌ప్రభు, ఏఈలు రమేష్, పరమేష్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

బల్మూర్: మండలంలోని మహాదేవ్‌పూర్ స్టేజీ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తుమ్మెన్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్‌గౌడ్‌ను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శ్రీపతిరావు, శ్రీనువాసులు, చంద్రమోహన్, శ్రీనివాసచారి, అంతటి మల్లేష్ ఉన్నారు

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

పెద్దకొత్తపల్లి: ప్రతిరోజు పోషకాహారం తీసుకోవాలని పీడీపీఓ వెంకటరమణమ్మ సూచించారు. మండలంలోని పెద్దకార్పాముల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల సందర్భంగా పోషకాహారంపై బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ జయలలిత, నిర్మల, మంజుల, అలివేల, భాగ్య, మాధవి, జయసుధ, గీత, చంద్రకళ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి హాజరయ్యారు. పౌష్టికాహార వస్తువులను ప్రదర్శనగా ఉంచి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ గిరిజ, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, మాజీ ఎంపీటీసీ సుధీర్‌గౌడ్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని పెద్దూరు రైతు వేదికలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. సీడీపీఓ సంగీత, ఏపీఎం నిరంజన్‌తోపాటు పలువురు సఖీ సంస్థ నిర్వాహకులు అంగన్‌వాడీ టీచర్లులకు, మహిళలకు, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. సఖి సెంటర్ నిర్వాహకురాలు సునీత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయమణెమ్మ, ఏపీఎం నిరంజన్ పాల్గొన్నారు.



పెద్దకార్పాములలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ వెంకటరమణమ్మ

కోడేరు: మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషక వారోత్సవాలలో సీడీపీఓ వెంకటరమణమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది వరలక్ష్మి, శిరీష, డి.లక్ష్మి, స్వాతి, నాగమణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కల్వకుర్తి టౌన్: కోఠి ఉమెన్స్ మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, రజక సంఘం నాయకులు బుధవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా చాకలి ఐలమ్మ మనువరాలు శ్వేతకు మహిళా కమిషన్‌లో చోటు కల్పిస్తామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు నాని, సంతోష్, వెంకటేశ్, గోపాల్, రాములు, పలువురు పాల్గొన్నారు.

కొల్లాపూర్: కోఠి ఉమెన్స్ మహిళా యూనివర్సిటీకి తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పేరును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై రజక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో రజకసంఘం జిల్లా అధ్యక్షుడు చాకలి నర్సింహ, యాపట్ల చంద్రశేఖర్, తిప్పరాజుల సన్నీ, నాయకులు చిన్న మహంకాళి, పరశురాముడు, జగదీష్ తదితరులున్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగుళాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com